sakshi

23-12-2014

# ఎంజీఐటీలో రామానుజం జయంతి వేడుకలు




**గణితం శాస్త్రం కొత్త ఆవిష్కరణల సీడీని విడుదల చేస్తున్న ముఖ్యఅతిథులు**

మణికొండ: గణిత జీనియస్ శ్రీనివాస రామానుజం జయంతి వేడుకలను నగర శివారులోని మహాత్మా గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓయూ మేథ్స్ ప్రొఫెసర్ బి.శంకర్ ముఖ్యఅథితిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామానుజం లెక్కల్లో ఎన్నో సమస్యలను పరిష్కరించి తన తెలివి తేటలను ప్రపంచానికి చాటిన గొప్పవ్యక్తన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు మాలకొండారెడ్డి, ప్రిన్సిపల్ చంద్రమోహన్‌రెడ్డి, హెచ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ డాక్టర్ ఎస్.రాజిరెడ్డిలతో పాటు వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.